ప్రజాశక్తి
సోమవారం 7 అక్టోబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



కోడూరు తీరంలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
మండలంలోని కోడూరు సముద్ర తీరంలో ఆదివారం సందడి వాతావరణం నెలకొంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్య లో ప్రజలు కోడూరు బీచ్‌కి తరలి వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజల రాకపోకలు సాగాయి. కుటుంబాల సమేతంగా కదలి వచ్చి తీరం వెంబడి సంద డి చేశారు. ముఖ్యంగా యువత ఆటపాటలతో సంద డి చేసింది. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు సంభవించకుండా తీరం వెంబడి ఎస్ఐ వీరేంద్ర బాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

కోడూరు తీరంలో పర్యాటకులు

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలకు

'సింహపురి' వేదిక

8న ఆహ్వాన సంఘం ఏర్పాటు సభ

ప్రజాశక్తి-నెల్లూరు :ఉద్యమాల పురిటి గడ్డ 'సింహపురి' సిపిఎం 27వ మహాసభలకు వేదిక కానుంది. 2025, ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ మహాసభలు నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆ మహాసభల నిర్వహణకు ఆహ్వాన సంఘం ఏర్పాటుకు మంగళవారం ఉదయం 10 గంటలకు టౌన్‌హాలులో సభా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 47 ఏళ్ల తర్వాత సిపిఎం రాష్ట్ర మహాసభలు నెల్లూరులో నిర్వహించే అవకాశం దక్కిందన్నారు. ఈ మహాసభలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలనే ప్రయత్నంలో భాగంగా ఆహ్వానసంఘం ఏర్పాటు సభ నిర్వహిస్తున్నా మన్నారు. ఆహ్వాన సంఘం ఏర్పాటు సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.ఎ. గఫూర్, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సభకు జిల్లాలోని ప్రముఖులు, మేధావులు, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, సానుభూతిపరులు, ప్రజలు పాల్గొని అమూల్యమైన సలహాలు, సూచనలు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

పారిశుధ్య కార్మికులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పురపాలక సంఘ కార్యాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు పిపిఇ కిట్లు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన కర్తవ్య నిర్వహణ ఘనమైనదన్నారు. శానిటేషన్ వర్కర్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమితమైన ప్రేమ ఉందన్నారు. పారిశుధ్య కార్మికులకు ఏ కష్టం వచ్చినా తాము అండగా ఉంటానన్నారు.మునిసిపల్ కమీషనర్ అనూష మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేసినట్లు ఆమె చెప్పారు. వారికి పారిశుద్ధ్యం పై స్లోగన్స్, వ్యాసరచన పోటీలు నిర్వహించి మెమొంటోలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఆర్ఐ. రామయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

వికలాంగుల సంక్షేమంపై దృష్టి : సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో ప్రపంచ బధిరుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధులతో పాటు మిత్రుల సహకారంతో రూ.25 లక్షలు సమకూరుస్తామని హామీ ఇచ్చారు.దివ్యాంగుల మనోసంకల్పం చాలా గొప్పదని,కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తమ వంత సహకారం అందజేస్తామన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలతో మాట్లాడి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపుకు కృషి చేస్తామన్నారు. తాము చేస్తున్న ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైతం సహకారమందిస్తారన్నారు. మన్నెం పెంచలనాయుడు, హజరత్ నాయుడు, బాబు చౌదరి, జాఫర్ షరీఫ్, బాలకృష్ణ చౌదరి ఉన్నారు.

8న 'వక్ఫ్'చట్ట సవరణలపై సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ చట్ట సవరణలు - వాటి పరిణామాలు అనే అంశంపై 8న మంగళవారం సాయంత్రం 5గంటలకు డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆవాజ్ జిల్లా కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు, ఆవాజ్ వ్యవస్థాపకులు ఎంఎ గఫూర్ హాజరై ప్రసంగిస్తారన్నారు. లౌకిక ప్రజాతంత్ర వాదులు, మైనారిటీ సోదరులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

'టిఆర్ఆర్'లో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-కందుకూరు :స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ స్వయం ప్రతిపత్తి కళాశాలలో బి.ఎ., బి.యస్సీ., బీ.కాం.కోర్సుల్లో మిగిలిపోయిన సీట్లకు ఈనెల 7,8,9 తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, డా.యం.రవి కుమార్ తెలిపారు. బీ. కాం. కంప్యూటర్ అప్లికేషన్స్, బీ. యస్సీ నందు మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బాటని, బిఎ నందు స్పెషల్ ఇంగ్లీష్, ఎకనామిక్స్ ,పొలిటికల్ సైన్స్ కోర్సులలో ఖాళీలను స్పాట్ అడ్మిషన్లతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-గుడ్లూరు : ఎలాంటి అమ్ముతుల్లేకుండా మండలంలోని నరసాపురం నుంచి కావలి పట్టణానికి అక్రమంగా తరలిపోతున్న మూడు ఇసక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు గుడ్లూరు ఎస్సై వెంకట్రావు ఆదివారం తెలిపారు. ఇసక ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తునట్లు ఆయన తెలిపారు.

భవిష్యత్తు ఎర్ర జెండాదే..!

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి - ఇందుకూరుపేట :ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులు ఇప్పటికే పలు దేశాలలో అధికార పగ్గాలు చేపట్టారని, భారతదేశంలోనూ ఎర్రజెండాదే భవిష్యత్తు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ఆదివారం ఇందుకూరుపేటలోని సిపిఎం కార్యాల యంలో సిపిఎం ఆరో మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందుకూరుపేట శాఖ కార్యదర్శి కోనేటి వెంకయ్య సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మైపాటి కోటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి మూల రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో శ్రీలంక, నేపాల్, చైనా, లాటిన్ అమెరికా వంటి దేశాలలో ఇప్పటికే కమ్యూనిస్టులు అధికార పగ్గాలులు చేపట్టారన్నారు. దోపిడి అధికమైనప్పుడు కార్మికులు, పీడిత ప్రజలు ఎర్రజెండా చెంత చేరుతారన్నారు. చేత బిజెపి ప్రభుత్యం అన్ని విధాలుగా ప్రజలను దోపిడీ చేస్తుందని, దానికి దొంతా పడుతూ ప్రాంతీయ పార్టీలు కూడా ప్రజలపై అనేక భారాలను మోపుతు న్నాయన్నారు. దేశాన్ని అంబాని, ఆదానిలకు కట్టపెట్టే యోజనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇసుక ఉచితంగా ఇస్తానన్న టిడిపి ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందన్నారు. యథేచ్ఛగా రాత్రులు, ఇతర రాష్ట్రాలకు ఇసుకను దాటిస్తున్నారన్నారు. సామాన్యులకు అందే పరిస్థితి లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతులపై మోపిన విద్యుత్ భారం దిగకముందే మళ్లీ టిడిపి ప్రభుత్వం రైతులపై కరెంటు భారాన్ని మోపేందుకు కసరత్తు చేస్తుందని విమర్శించారు. మండలంలో ముఖ్యంగా కాజ్వే నిర్మాణం, మైపాడు రోడ్డు విస్తరణ, మైపాడు బీచ్ పర్యాటకంగా అభివద్ధి అనే అంశాలపై సిపిఎం ఎప్పటికప్పుడు తమ గళం విప్పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్, గోగుల శ్రీనివాసులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, తిక్కవరపు సుధాకర్ రెడ్డి, సిఐటియు నాయకులు ఎస్.కె చాన్ బాషా, మనోహర్, దయాసాగర్, శ్యామ్ రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ఎం కోటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి, ఇందుకూరుపేట

టిడ్కో నివాస ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు :టిడ్కో నివాస ప్రాంతాల అభివద్ధి పై టిడ్కో చైర్మన్, జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ప్రత్యేక దష్టి సారించినట్లు జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. శనివారం ఆయన స్థానిక జనసేన నాయకులు, ఉన్నత అధికారులతో కలిసి భగత్ సింగ్ కాలనీ , అల్లీపురం లో ఉన్నటువంటి టిడ్కో నివాసాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సుందరామి రెడ్డి, గునుకుల కిషోర్, లాయర్ శ్రీరామ్,కష్ణా రెడ్డి, బోను బోయిన ప్రసాద్, వార్డ్ ఇంచార్జి సుల్తాన్ ఉన్నారు.

ఫ్లెక్సీ తొలగింపుపై వివాదం

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలో ఫ్లెక్సీల వివాదం నెలకొంది. గడిచిన కొన్ని రోజుల కిందట నగరంలోని మెడికవర్ ఆస్పత్రి సమీపంలో జాతీయ దహదారి వద్ద 13వ డివిజన్ నాయకుడు పేనేటి శ్రీకాంత్ డిప్యూటీ సిఎం, జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ స్వాగత కటౌట్ ఏర్పాటు చేశారు. ఆదివారం నెల్లూరు రూరల్ వైసిపి నియోజకవర్గ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి ల కోసం ఆ పార్టీ శ్రేణులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో వైసిపి శ్రేణులు జనసేన నాయకుడు ,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలుకుతూ రోడ్డు సైడ్ ఏర్పాటు చేసిన ఉన్న కటౌట్‌ను తొలగించి తమ పార్టీ నాయకులకు చెందిన ఆహ్వానం ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతో వివాదం మొదలైంది. సమాచారం తెలుసుకున్న జనసేన నగర అధ్యక్షుడు దిగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో జనసైనికులు, భారీగా ఆ ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసు అధికారులు హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకోని ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఇరు వర్గాలకు సర్దిచెప్పి ఆ ప్రాంతం నుంచి పంపించి వేశారు. జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ వైసిపి నేతలు చేస్తున్న దౌర్జన్యాలకు భయపడేది లేదన్నారు..జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ ,మురళీ రెడ్డి, శనివరపు అజయ్ బాబు , ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

'నూకసాని'కి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా నూకసాని బాలాజీని విజయవాడ లోని కార్యాలయం లో టి ఎన్ ఎస్ ఎఫ్ మాజీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు కాటూరి వెంకటేశ్వరరావు, పమిడి భాను ఛందర్ లతో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

షర్మిల క్షమాపణలు చెప్పాలి : జనసేన

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర డిప్యూటి సిఎం, జనసేన వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్‌కి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై. ఎస్. షర్మిల అర్థం లేని విమర్శలు చేస్తున్నారని జనసేన నాయకులు ధ్వజమెత్తారు. ఆదివారం నగరంలోని జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు మీడియా సమావేశం మాట్లాడారు. జనసేన నాయకులు నూనె మల్లిఖర్జున యాదవ్, లాయర్ శ్రీరామ్ మాట్లాడుతూ షర్మిల తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. జనసేన నాయకులు ఏటూరి రవి కుమార్, నాగరత్నం యాదవ్, గుర్రం కిషోర్,మనోజ్, శ్రీను ముదిరాజ్, సురేష్, ప్రసాద్ యాదవ్, శ్రీకాంత్ ఉన్నారు.

కాంగ్రెస్ వాది దివి మాలకొండ మృతి

ప్రజాశక్తి-కందుకూరు : ప్రముఖ కాంగ్రెస్ వాది, మానుగుంట కుటుంబ అనుచరులు దివి మాల కొండయ్య అలియాస్ చక్కెర మాల కొండయ్య ఆదివారం మృతిచెందారు. మాలకొండయ్య మరణం తీరని లోటు అని పలువురు గాంధేయ వాదులు, పలు పార్టీల నాయకులు, తెలిసిన శ్రేయోభిలాషులు అభిప్రాయపడ్డారు. కందుకూరు నియోజకవర్గంలో రాజకీయంగా మానుగుంట కుటుంబానికి అత్యంత విశ్వసనీయమైన నాయకులుగా వెలుగొందారని, స్వర్గీయ మానుగుంట ఆదినారాయణ రెడ్డి కాలము నుండి రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించే వారని, అదేవిధంగా మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డితో సహచర్యం కొనసాగించారని పలువురు గుర్తు చేసుకుంటున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ మహాదేవపురం మజార రెవెన్యూ కాలనీ వద్ద ఉన్న అంగన్‌వాడీ కేంద్రం సమస్యలకు నిలయంగా మారింది. తి కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్ళ కంపలు పెరిగి కేంద్రానికి వచ్చే చిన్నారులకు, గర్భవతులకు ఇబ్బందికరంగా మారినవి. దోమలకు నిలయంగా మారింది. బురదలో పందులు సైర్య విహారం చేయటం సర్వసాధారణమైనది.మరొకపక్క విషపురుగులు, పాములు కేంద్రం వైపుగా వస్తు పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నవి. అధికారులు స్పందించాల్సి ఉంది.

చోరీల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :చోరీలను నివారించేందుకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌ను వినియోగించుకుని పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని ఎస్పి జి.కృష్ణకాంత్ పిలుపు నిచ్చారు. ఆదివారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. దసరా పండుగ రోజుల్లో ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు దొంగతనాలుజరగకుండాఅప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. 944079 6383 లేదా 9392903413 నంబర్ లకు లేదా స్థానిక పోలీసులను సంప్రదించి ఎల్‌హెచ్ఎంఎస్ యాప్ సేవలు ఉచితంగా వాడుకోవచ్చున్నారు.

వడ్డే ఓబన్నకు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో రాష్ట్ర వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 178వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు ఎం.సింహగిరి అధ్యక్షత వహించారు. ఎపి వడ్డెర వత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ హాజరై వడ్డే ఓబన్న చిత్రపటమునకు పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో మారుమూల గ్రామంలో సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు 1807 జనవరి 11 న జన్మించారన్నారు. ప్రాంతంలో పంటలు పండకపోయినా రైతులు పన్ను కట్టాల్సిందేనని బ్రిటిష్ వారు పీడించారన్నారు. ఆ సమయంలో వడ్డెర ఓబన్న బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా వ్యతిరేకంగా రేనాడి ప్రాంతంలో ఒక్క నిప్పురవ్వలా ఒక మహా ఉద్యమాన్ని నిర్వహించారన్నారు. 1807 అక్టోబర్ 06న బ్రిటిష్ సైన్యం జరిపిన కాల్పులలో వీరమరణం పొందిన స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడాడు. వడ్డెర వత్తిదారులకు గ్రానైట్ , కంకర ,ఇసుక లాంటి క్వారీలన్నిటిలో వడ్డెర వత్తిదారులకు పూర్తి హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. వడ్డెర కార్పొరేషన్ కు 1500 కోట్లు బడ్జెట్లో కేకయించాలని వాటిని సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. చేతివత్తుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ రోజు రోజుకు చేతివత్తులు కునారిల్లుతున్నాయని ఆ వత్తుల్లో కొనసాగే వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలన్నారు. ఓ సి సి ఐ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి రమణయ్య, వడ్డెర వత్తుదారుల సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు , ఎం. నాగర్జున ,పి హర్షవర్ధన్ ,అచ్చి అనంతయ్య ,అచ్చితిరుపాలు, మొద్దూరు ప్రవీణ్ కుమార్ ,యామాల వెంకట్రావు, ఎం. ప్రసాద్ ,ఉప్పు మస్తానయ్య ,గుంజి కాసిం, దేవల్ల ప్రసాదు, సురేంద్ర, వడ్డెర సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు ఎం. నవీన్ బాబు వడ్డెర మహిళ నాయకురాలు ఎం. లక్ష్మి రజిని ఉన్నారు.

వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

కోడూరులో భూ వివాదం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
తెలుగు తమ్ముళ్ళ దౌర్జన్యాల కారణంగా మండలం కోడూరులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంటుంది. అధికారాన్ని అడ్డం పెట్టుకొని తెలుగు తమ్ము ళ్ల కొందరు భూముల ఆక్రమణలకు పాల్పడుతూ అడ్డు కొన్న వారిపై దౌర్జన్యాలకు దిగుతూ రెచ్చిపోతున్నారు. కోడూరు బిట్ -1 సర్వే నంబర్ 500లో రైతు నిశాంత్ రె డ్డి అదే ప్రాంతంలోని కోరమాండల్ ఆక్వా బయోటెక్ ఇం డస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ లో 1.50 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. ఈ మేరకు కంపెనీ ప్రతినిధులు భూమిని నిశాంత్ రెడ్డికి రిజిస్ట్రేషన్ చేశారు. భూమిలో పనులు చేసుకుంటుండగా అదే ప్రాంతానికి చెందిన తెలుగు తమ్ముళ్లు ఆ భూమి తమది అంటూ నిశాంత్ రెడ్డిని అడ్డుకున్నారు. దీంతో ఘటనా స్థలిలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. భూమి తమది అంటూ నిశాంత్ రెడ్డిపై దౌర్జన్యానికి పా ల్పడిన తెలుగు తమ్ముళ్ల వద్ద వివాదాస్పద భూమికి సం బంధించి ఎటువంటి రికార్డులు లేకపోవడం గమనార్హం. ఈ భూ వి వాదం కాస్త అటు తిరిగి ఇటు తిరిగి సర్వేపల్లి ని యోజవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దష్టికి వెళ్ళింది. దాంతో సోమిరెడ్డి భూ వివాదాన్ని సర్దుబాటు చేయమని స్థానిక టిడిపి నా యకులు వీరబోయిన గంగాధర్ కు అప్పగించారు. ఆ వివాదాస్పద భూమిని కొంత తెలుగు తమ్ము ళ్లకు ఇప్పించేలా చర్చ లు జరుగుతున్నట్లు తెలిసింది. భూమి తనదైతే తా నెందుకు పరిహారం ఇవ్వాలన్నది నిశాంత్ రెడ్డి వాదన వినిపిస్తోంది. ఏది ఏమైనా మండల ప్రశాంతగా ఉండాలంటే భూ వివాదాలకు రెవెన్యూ ఉన్నతాధికారులు చెక్ పెట్టాల్సిన అవసరముంది.

వివాదాస్పద భూమిలో పోలీసులు (ఫైల్)

'ప్రకాశం'లో ఎన్‌సిసి శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు
గుంటూరు గ్రూప్ నకు చెందిన 34(ఎ) బెటాలియన్ ఆధ్వర్యంలో పది రోజులు పాటు జరిగే కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-5 ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ లో ఆదివారం బెటాలియన్ అధికారులు ప్రారంభించారు.ఈ క్యాంపులో వివిధ బెటాలియన్ నుండి వచ్చిన 550 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొంటున్నారు. నెల్లూరు, గుంటూరు, ప్రకాశం జిల్లాల యొక్క 23(ఎ) బి.ఎన్,24(ఎ) బి.ఎన్,34(ఎ)బి.ఎన్ బెటాలియన్ 2(ఎ)ఇఎంఇ మొదలగు బెటాలియన్ల కు సంబంధించినటువంటి విద్యార్థులు ఈ శిక్షణకు హాజరయ్యారు. ఈ శిబిరంలో వారికి సంబంధించిన వివిధ అంశాలలో ఫిజికల్,ట్రైనింగ్, ఫైరింగ్, డ్రిల్ , లీడర్ షిప్ మొదలగు అంశాల యందు ట్రైనింగు ఈ పది రోజులు జరగనుంది. ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు దసరా సెలవులు కావడంతో ఎన్.ఎస్.సి శిక్షణకు వచ్చిన విద్యార్థుల బాలుర,బాలికలకు వసతి గహాలను ఇచ్చినామని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య తెలిపారు.

వైభవంగా అభిషేకం

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాల్గవ రోజు ఆదివారం అంకమ్మ తల్లి అమ్మవారికి ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు..ఉభయ దాతలు దొంతి నరేంద్ర ధర్మపత్ని శివపార్వతి, జిడ్డు జయకష్ణ ధర్మపత్ని శ్రీలత, చీదేళ్ళ కష్ణ ధర్మపత్ని పద్మలీల, నాగినేని కోటేశ్వరరావు ధర్మపత్ని రేవతి, దారం మాల్యాద్రి ధర్మపత్ని గంగమ్మ,అనుమాలశెట్టి శ్రీకాంత్ ధర్మపత్ని సుధారాణి, అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఈవో కష్ణవేణి, భక్తులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో.. పెద్ద బజారులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నాల్గవ రోజు ఆదివారం భక్తులకు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ ప్రెసిడెంట్ కోటవెంకట నరసింహం, ప్రధాన కార్యదర్శి ఇన్నమూరి నరసింహ, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు వర్కర్స్ యూనియన్

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -నెల్లూరు :రైస్‌మిల్లు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా ఎస్. జోగి నాయుడు, కార్యదర్శిగా ఎ శివకుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం 3వ మైలు సిపిఎం కార్యాలయంలో ఎస్ కె రఫీ అధ్యక్షతన రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ "జన రల్ బాడీ" సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా నికి ముఖ్య అతిథులుగా సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కిష్టయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం డి. అబ్దుల్ అజీజ్ లు పాల్గొన్నారు. బత్తల కిష్టయ్య మాట్లాడుతూ రైస్ మిల్లు లో కార్మికులకు వెంటనే జీతాలు, కూలీలు పెంచాలని డిమాండ్ చేశారు.మిల్లు లో కార్మిక చట్టాలు అమలు చేయాలని, కార్మికు లు పట్ల కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి, ఈఎస్ ఐ, పిఎఫ్ అమలు చేయాలి, సర్వీసు, బోనస్, ఓటి లు చట్ట పరంగా యాజమాన్యం ఇవ్వాలని కోరారు. వాటికోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. యూనియన్ బాధ్యులు ఎం డి. అబ్దుల్ అజీజ్ మాట్లా డుతూ రైస్ మిల్లు కార్మికులు 2016 సంవత్సరం లో వారి సమస్యల పరిష్కారం కోసం "సమ్మె "చేసామని చెప్పారు. ఆ సమ్మెలో చేసిన ఒప్పందాలను వెంటనే యాజమాన్యం అమలు చేయాలనీ తెలియజేసారు. అనంతరం నూతన కమిటీ రైస్ మిల్లు వర్కర్స్ యూని యన్ రూరల్ కమిటీ (సిఐటియు)గా 21 మంది సభ్యులతో ఏర్పాటు చేశారు. అధ్యక్షులు ఎస్. జోగి నాయుడు, కార్యదర్శి ఏ. శివకుమార్, ట్రెజరర్ జి. సతీష్,ఉపాధ్యక్షులు యు. రామారావు, సహాయ కార్యదర్శి వాసు ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.

అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ జోగినాయుడు, ఎ శివకుమార్

కులగణన ఆధారంగా

రిజర్వేషన్లు అమలు చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు : దేశవ్యాప్తంగా కులగనణ చేసి తద్వారా రిజర్వేషన్లను అమలు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు సి ఎస్ సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152 ఆవిర్భావ దినం సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. . ఎస్సీలు,ఎస్టీలు, బీసీలు, పేదలు ఒకవైపు ఉంటే అగ్రకుల సంపన్న పెట్టుబడిదారులు మరొకవైపు ఉన్నారన్నారు. సామాజిక అంతరాలను బహిర్గతం చేయాలంటే కుల గణన తప్పక చేయాల్సి ఉందన్నారు. సిపిఐ నాయకులు మాల కొండయ్య, సురేష్, సిపిఎం నాయకులు గౌస్, ఐఎఫటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్ మోహన్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పిహెచ్ శ్యాం,ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు కె నాంచార్లు,ఎపిటియఫ్ నాయకులు హరిబాబు, రిటైర్డు బ్యాంకు మేనేజర్ పి కోటేశ్వరరావు, సుధీర్, జనార్దన్, నాగయ్య ఉన్నారు.

ఎపి 'హంస' రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు :ఎపి స్టేట్ హెల్త్ ఎడ్యుకేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఆదివారం నగరంలోని ఓ ప్రయివేట్ భవనంలో రాష్ట్ర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా మలినేని భానుమూర్తి, గుంటూరు జిల్లా, రాష్ట్ర అధ్యక్షులుగా వెంకటంˆమణ, నంద్యాల జిల్లా, రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా చేజర్ల సుధాకర్ రావు, నెల్లూరు జిల్లా,రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా టి. జయ ప్రకాష్, కడప జిల్లా, రాష్ట్ర కోశాధికారిగా ఎన్ హరిప్రసాద్, నెల్లూరు జిల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సయ్యద్ బేగం, విశాఖపట్నం జిల్లా, రాజేంద్ర కుమార్ - కష్ణాజిల్లా మహమ్మద్ రఫీ -చిత్తూరు జిల్లా, శివరామకష్ణ - విశాఖ పట్నం జిల్లా, ఎం వి విజయభాస్కర్ -ప్రకాశం జిల్లా, మహిళా వింగ్ సెక్రటరీగా సరోజినీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీలుగా యు వి వెంకట రమణ - అనంతపురం జిల్లా జిల్లా పద్మావతి - కర్నూలు జిల్లా, పి ఉమా సీతా మహాలక్ష్మి, ఎం టాటా బాయ్, ఆర్ ధనలక్ష్మి, డి వెంకటగిరి, బాబు, జి సునీత, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ గా అనిల్ కుమార్, అనురాధ, విజయ్ కుమార్, సత్యవతి, తులసి వంశీ, సుమతి,మంగమ్మ ఎన్నికైనట్లు ప్రకటించారు.

గీత కార్మికులకు మద్యం షాపులు కేటాయించాలి

నెల్లూరు :గీత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం కేటాయిస్తున్న మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించారని, ఆ షాపులను వారికే కేటాయించాలని బినామీలను ఎట్టి పరిస్థితిలో కూడా ప్రోత్సహిం చకూడదని గౌడ్ ఐక్యవేదిక సీనియర్ నేత బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్ పేర్కొన్నారు. నగరంలోని గౌడ్ ఐక్యవేదిక కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా మాట్లాడుతూ గౌడ కులస్తులు ఆర్థిక కష్టాలు తొలగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గౌడ కులస్తులకు మంచి అవకాశాన్ని కల్పించారన్నారు. గౌడ్ సంఘం రాష్ట్ర నేత అన్నం దయాకర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు కేటాయించిన మద్యం దుకాణాలకు ఇతర కులస్తులు జోక్యం చేసుకొని బినామీలుగా టెండర్లు వేయిస్తే సహించేది లేదన్నారు గౌడ సంఘం నేత నడవడి ముత్యం గౌడ్ మాట్లాడారు. గౌడ సంఘం రాష్ట్ర నేత అన్నం దయాకర్ గౌడ్, కేఎన్ఆర్ గ్రూప్ అధినేత కుడుముల నాగేశ్వరరావు గౌడ్, దద్దోలు చక్రపాణి, వెంపులూరు భాస్కర్ గౌడ్, చిలక శ్రీనివాసులు, మారుపోయిన జనార్ధన్ గౌడ్, జడపల్లి రామారావు, తుళ్లూరు మల్లికార్జున, పంతంగి సుబ్బారావు, మోర్ల శీనయ్య, దాసరి వెంకటేశ్వర్లు, శ్రీహరి, బి శంకరయ్య, మడపర్తి రాజగోపాల్ ఉన్నారు.

గుడ్లూరు జెడ్‌పిటిసి బాపిరెడ్డి మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు మండలం జెడ్‌పిటిసి కొరిశపాటి బాపిరెడ్డి (56)అనారోగ్యం కారణంగా నెల్లూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు వారి బంధువులు తెలిపారు. వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి జెడ్పీటిసిగా విజయం సాధించిన బాపిరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని మండల వైసిపి నాయకులు విచారం వ్యక్తం చేశారు. బాపిరెడ్డి మరణించడంపై సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు ప్రగాఢ సంతాపం తెలిపారు. గుడ్లూరు మండల వైసీపీ అధ్యక్షులు కాపులూరి కృష్ణ, యాదవ్, గొల్ల రమేష్ ,గాజుల కిషోర్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

బాపిరెడ్డి (ఫైల్)

సిపిఎం శాఖా మహాసభలు

ప్రజాశక్తి-ఉలవపాడు : పిటిపి ఫ్యాక్టరీ సిపిఎం శాఖా కార్యదర్శిగా గంజి శ్రీనువాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జివిబి కుమార్ తెలిపారు. ఆదివారం ఉలవపాడులో పిటిపి ఫ్యాక్టరీ శాఖా మహాసభ ఆ పార్టీ సీనియర్ నాయకులు చిమటా.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్, మాజీ ఎంఎల్ఎ ఆర్ఎస్ రాజు మరణాలకు సంతాపం తెలిపి జోహార్లు అర్పించారు. మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి జివిబి కుమార్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చారన్నారు. ఫలితంగా కార్మికులు అనేక హక్కులను కోల్పోతున్నారని తెలిపారు. బోనస్‌ను తగ్గించడం, ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులందరికీ పిఎఫ్ కట్టకపోవడం, ఫ్యాక్టరీలో రెస్ట్ రూము, భోజన వసతి వంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం శోచనీయమన్నారు. వీటికోసం రాబోయే కాలంలో పోరాటాలు ఉద్యమాలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను పెంపుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. కనీస వేతనాలు అమలు కోసం, మెరుగైన వేతన ఒప్పందం కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు పి మస్తాన్‌బీ, చిలుకా.శ్రీనువాసులు, చిమటా శ్రీనివాసులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా గంజి శ్రీనువాసులును ఎన్నుకున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో ఆదివారం సిపిఎం శాఖ మహాసభలు సీనియర్ నాయకులు మునగాల సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహా సభల్లో ఇప్పటి వరకు నిర్వహించిన పోరాటాలు, ఫలితాలపై చర్చ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలు, భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయించుకొని కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. మర్రిపాడు శాఖ కార్యదర్శిగా ఎస్‌డి రహంతుల్లా, సిఐటియు శాఖ కార్యదర్శిగా గుండుబోయిన శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంగన్‌వాడీ, ఆశా, సభ్యులు అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహమతుల్లా, సిఐటియు కార్యదర్శి రత్నయ్య, ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు లక్ష్మి, ఐద్వా గ్రామ నాయకురాలు ఖాసింబీ, శేషయ్య పాల్గొన్నారు.

వరద బాధితులకు వస్తు సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - కావలి

విజయవాడలో సంభవించిన ఆకస్మిక వరదలకు సంబంధించి బాధిత కుటుంబాలకు ఆదివారం రెడ్‌క్రాస్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో వస్తు సామగ్రి పంపిణీ చేశారు. 1100మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10వేల విలువైన వంట పాత్రలు, దోమతెరలు, దుప్పట్లతో కూడిన రిలీఫ్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ పంపిణీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ, బుడమేరు పొంగి వరదలు సంభవించిన కొద్ది గంటల వ్యవధిలోనే రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వాలంటీర్ల సహాయంతో, పదుల సంఖ్యలో ప్రాణాలను కాపాడడంతో పాటు, ముంపు ప్రాంత ప్రజలకు తాజా ఆహారం సమకూర్చి, బాధితులకు స్వాంతన కలిగించిందన్నారు. అంతేకాక అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలు నిర్వహించిందని, తమ కావలి రెడ్‌క్రాస్ నుండి కూడా ఒక బృందం ఒక లక్ష పదిహేను వేల రూపాయల విలువైన మందులు తీసుకొచ్చి సింగ్ నగర్, కండ్రిక తదితర ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామన్నారు. త్వరలో నెల్లూరు జిల్లా నుండి మరో 1000 మందికి రిలీఫ్ కిట్లు పంపిణీ చేస్తామని రవి ప్రకాష్ పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, విశ్రాంత అదనపు చీఫ్ సెక్రటరీ అశ్వని కుమార్ పరిడా, కోశాధికారి డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, తదితరులున్నారు.

జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలం లోని పెగళ్లపాడులో జనసేన జెండాను ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు వరకు జనసేన పార్టీని చులకనగా చూసిన వారు ఎన్నికల ఫలితాల అనంతరం బలమైన రాజకీయ శక్తిగా చూస్తున్నారు యువత మహిళలు జనసేనకు మద్దతు తెలిపారన్నారు. జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి వ్యక్తికి రూ.5లక్షల బీమా ప్రయోజనాన్ని అందించనుందన్నారు. ప్రతీ సంవత్సరం క్రియాశీల సభ్యత్వం పెంచుకోవడం ద్వారా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో జనసేన అడుగులు వేస్తుందన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఉపాధ్యక్షులు డబ్బుకొట్టు నాగరాజు యాదవ్, మాజీ సర్పంచ్ శేషం హజరత్ బాబు యాదవ్, డబ్బు కొట్టు తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-కోవూరు

మండల పరిధిలోని ఇనమడుగు పంచాయతీ జమ్మిపాలెంలో గుండా బత్తిన శేషయ్య ఇంట్లో భార్య లక్ష్మి వంట చేస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ లీకై మంటలు చెలరేగి ఇల్లు దగ్ధమైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. హుటాహుటిన అందరూ బయటికి పరుగులు తీశారు. ఇంట్లో ఉన్న వస్తువులు మూడు సవర్ల బంగారు రూ.25 వేలు నగదు అగ్నికి ఆవుతయ్యాయి. స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

ప్రజాశక్తి-కోవూరు

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోవూరు మండలంలో ఆదివారం చోటుచేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే.. పడుగుపాడు ఎన్‌టిఆర్ నగర్ గిరిజన కాలనీకి చెందిన గంధళ్ళ సురేష్ (39) ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రెండు నెలల నుంచి భార్యతో విడిగా సురేష్ వాళ్ళ అమ్మదగ్గరే ఉంటున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి మృతదేహాన్ని కోవూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్ట్‌మార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తెలిపారు.

గడ్డిమందుతాగి ఒకరు మృతి

మండలంలోని పాటూరు గ్రామానికి చెందిన తాత ముకేష్ (39) మద్యం మత్తులో అక్టోబర్ 1వ తేదీన గడ్డి మందు తాగారు అప్పటి నుంచి నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ముకేష్‌కు భార్య, ఇద్దరు పిల్ల లున్నారు. భార్యతో మూడు సంవత్సరాల నుంచి దూరంగా ఉంటున్నాడు.

మెరుగైన విద్యుత్ కోసం నూతన సర్కిల్స్

జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు వి.విజయన్

ప్రజాశక్తి-నెల్లూరు

వినియోగదారులకు మెరుగైన విద్యుత్తు సరఫరా చేసేందుకు, రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటు కావడంతో సిబ్బంది సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు నూతనంగా సర్కిల్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో జిల్లాకు చెందిన కొంతమంది అధికారులను, సిబ్బందిని ఆయా సర్కిల్స్‌కు రాష్ట్ర అధికారుల సూచనల మేరకు పంపించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఏయే ప్రాంతాలు నూతనంగా ఏర్పడిన సర్కిల్స్ పరిధిలోకి వస్తాయి. ఏఏ అధికారులను ఆయా సర్కిల్స్‌కు బదిలీ చేశారో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు వి.విజయన్ మాటల్లో..

ప్రశ్న గతంలో ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలో 5 సర్కిల్స్ ఉండేవి, ఎపిలో సరికొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నూతన జిల్లాలను కలుపుకొని ఎపిలో ప్రస్తుతం ఎన్ని సర్కిల్స్ ఏర్పాడ్డాయి. నూతనంగా ఏర్పడ్డ సర్కిల్స్‌కు జిల్లా నుంచి అధికారులను బదిలీ చేశారా..?

జవాబు. విద్యుత్ శాఖలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా కొంతమంది అధికారులను జిల్లా నుండి కొత్తగా ఏర్పడిన సర్కిల్స్‌కు పంపడం జరిగింది. గతంలో ఎపి పరిధిలో 5 సర్కిల్స్ మాత్రమే ఉండేవి. నెల్లూరు, తిరుపతి, కడప, కర్నూల్, అనంతపురం జిల్లాలు. రాష్ట్ర విభజన అనంతరం ఎపిలో కొత్త జిల్లాలు ఏర్పాటు కావడంతో ఎపి దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో చిత్తూరు, అన్నమయ్య, నంద్యాల, సత్యసాయి నాలుగు ప్రాంతాలను కొత్త సర్కిల్స్ ఏర్పడ్డాయి. ఈ కొత్త సర్కిల్స్‌కు పాత సర్కిల్స్ నుంచి కొంత మంది అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా జిల్లాలో పనిచేస్తున్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం అండ్ పి-1 పోస్టును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంఆర్‌టి అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తు నిర్ణయం తీసుకున్నాం. అలాగే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంఅండ్ పి-3 పోస్టును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్ అన్నమయ్య జిల్లాకు, అలాగే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.పి.ఇ.-2 పోస్టును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిపిఇ అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సిటీ మీటర్స్-1ను నంద్యాల జిల్లాకు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్కాడా అండ్ ప్రొటెక్షన్‌ను నంద్యాలకు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.పి.ఇ.-3ను అన్నమయ్య జిల్లాకు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రొటెక్షన్-2ను శ్రీ సత్యసాయి జిల్లాకు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.ఆర్.ఇ.ను సత్యసాయి జిల్లాకు బదిలీ చేశారు. జిల్లాలో ఉండే కొన్ని పోస్టులను రీ డిసిగ్నేషన్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిఎస్‌సిను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ స్కాడ అండ్ ట్రైనింగ్‌గా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమర్షియల్‌ను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ అండ్ కమర్షియల్‌గా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్ నెల్లూరును డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్-1గా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్ కావలిని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్-2గా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిటీ మీటర్స్-2ను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్ టి మీటర్స్ అండ్ సిటీ మీటర్స్-3గా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిటీ మీటర్స్-2ను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్.టి.మీటర్స్ అండ్ సి.టి.మీటర్స్-1గా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్.టి.ఎల్‌టి మీటర్స్‌ను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్.టి. సిటీమీటర్స్-2గా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రొటెక్షన్-1 ను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టిఆర్ఇ ప్రొటెక్షన్‌గా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్‌పిఎం-1ను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్టి మీటర్స్ అండ్ ఎస్‌పిఎంలుగా మార్పులు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



ప్రశ్న. పి.ఎం. సూర్యఘర్ ముఫ్తి బిజిలీ యోజన పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు జిల్లాలో నిర్వహిస్తున్నారా..? విద్యుత్ బకాయిల వసూళ్లపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. ప్రతిఒక్క సెక్షన్ ఆఫీసర్ వారి పరిధిలో పి.ఎం. సూర్యఘర్ ముఫ్తి బిజిలీ యోజన పథకంపై వినియోగదారులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించాలని సిబ్బందికి ఇప్పటికే సూచనలు చేశాం. విద్యుత్ బకాయిల వసూళ్లలో ప్రతిఒక్క సెక్షన్ వెనుకబడి ఉందని కావున ప్రతిఒక్క సెక్షన్ ఆఫీసర్ వారికి కేటాయించిన డిమాండ్‌ను కచ్చితంగా పూర్తి చేయాలని తెలిపాం. డి.సి.లిస్ట్ పక్కాగా తయారు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నాం. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అధికారి కానీ, ఓ అండ్ ఎమ్ సిబ్బంది విధి నిర్వహణ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారా.. లేదా.. అన్న విషయాలను గుర్తించేందుకు మూడు విషయాలను కొలమానంగా తీసుకుంటున్నాం. విద్యుత్ దీపాలు డే టైంలో వెలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారా లేదా.. వేలాడే విద్యుత్ తీగలు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నారా లేదా.. విద్యుత్ స్తంభాలకు క్రీపర్స్ అల్లుకోకుండా నివారించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో పరిశీలిస్తాం. ఈ మూడు విషయాలు ప్రతిఒక్కరూ పాటించాలని తెలిపారు. ప్రతీ సెక్షన్ ఆఫీస్, ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయలలో విద్యుత్ సిబ్బంది నిర్దేశించిన సమయానికి ఆఫీస్‌కు ఖచ్చితంగా వెళ్లాలని బయో మెట్రిక్ ద్వారా అటెండెన్స్ తీసుకుంటున్నాం.

ప్రశ్న. విద్యుత్ ప్రమాదాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.. ముఖ్యంగా రైతులకు ఈ ప్రమాదాల పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏమైనా తీసుకుంటున్నారా..?

జవాబు. విద్యుత్ ప్రమాదాలపై వినియోగదారులకు, రైతులకు అవగాహన కల్పించడానికి గోడపత్రికను కరపత్రాలను రిలీజ్ చేశాం. ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్‌లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. ముఖ్యంగా అన్ని డివిజన్లోని గవర్నమెంట్ ఆఫీసులు అన్నిట్లోనూ, విద్యుత్ సంస్థ ఆఫీసులు అన్నింటిలోనూ రద్దీ ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ఈ గోడపత్రికలను అంటించాం. వినియోగదారులు తమ ఇళ్లలో డాబాలపై ఆడుకునే పిల్లలు తీగలపై జాగ్రత్తగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. రహదారులు, ఇంటి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ తీగలు వేలాడుతూ ఉంటే ఎల్టి పరిస్థితుల్లో తాకకుండా చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేసి ఆ సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలి. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తెగి పడి ఉన్న విద్యుత్ తీగలు, స్తంభాలను తాకరాదు 1912కు కాని సంబంధిత అధికారికి కాని సమాచారం అందిస్తే సిబ్బందిని అప్రమత్తం చేస్తాం. ముఖ్యంగా పొలాల్లో పనిచేసే రైతులు పంపుసెట్లు వేసేటప్పుడు జరిగే ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించాం.

ముఖాముఖి

మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

అధికారుల పనితీరు మారాలి

ప్రజాశక్తి-కావలి : అధికారులు వారి పనితీరును మార్చుకోవాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బా నాయుడు పేర్కొన్నారు. కావలిలోని ఆయన కార్యాలయంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్రతో కలిసి ఆదివారం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు పూర్తి చేసుకుంటున్నా ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రోటోకాల్ పాటించకపోవడం బాధాకరమన్నారు. దగదర్తి ఎండిఒ నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, వారు అధికారులా.. లేదా పార్టీ నాయకులా.. సమాధానం చెప్పాలని మండిపడ్డారు. అధికారులు వైసిపి నాయకులకు తొత్తులుగా ఉండడం ఇప్పటికైనా మానాలని హెచ్చరించారు. వైసిపి వారు తమ స్వార్థానికి టిడిపిలోకి ఏ విధంగా చేరాలనే ఆలోచనతో నిరంతరం టిడిపి వారి చుట్టూ తిరుగుతున్నారని, వారికి సిగ్గు, శరం ఉండా అని దుయ్యబట్టారు. చంద్రబాబును జైలులో వేసినప్పుడు టపాసులు పేల్చిన వారు ఈరోజు టిడిపిలో ముందు ఉండడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. గతంలో తమని వైసిపి వారు ఎంతో ఇబ్బందులు, ప్రలోభాలకు గురి చేశారని, కానీ ఈరోజు వరకు తమ టిడిపిలోనే కొనసాగామని, పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామని, తమ శక్తి వరకు పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు.

కాలినడకన తిరుమలకు టిడిపి అభిమాని

ప్రజాశక్తి-కోవూరు : నారా చంద్రబాబు నాయుడు సిఎం అయితే తిరుమలకు పాదయాత్రతో వెళ్లి మొక్కు తీర్చు కొంటానని చెప్పిన టిడిపి అభిమాని ఎపి ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కంచర్ల మధుసూదన్‌కు కోవూరులో అభిమానులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో శేష గిరిరావు, కిషోర్, సుధాకర్, రఘునాథరావు, వెంకటేశ్వర్లు, నారాయణ, ప్రసాద్ పాల్గొని స్వాగతం పలికారు.

నరసింహులుకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని బట్టేపాడు సచివాలయంలో విధులు నిర్వహి స్తున్న బి.నర్సింహులు బదిలీపై వెళ్తున్న సందర్భంగా బట్టేపాడు సచివా లయం పరిధిలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఆదివారం స్థానిక సర్పంచ్ యల్లాల శ్రీనివాసుల రెడ్డి, స్థానిక నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంచారు. పంచాయతీ సెక్రటరీ నరసింహులు చేసిన సేవలు గురించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ యల్లాల శ్రీనివాసులు, వార్డు సభ్యులు వి.మల్లికార్జున రెడ్డి, ఎస్.కె.రమీజా, ఉదయగిరి పెంచలయ్య, పి.చిన్న సుబ్బ రామయ్య, మాజీ ఉపసర్పంచ్ అల్లారెడ్డి శివశంకర్ రెడ్డి, టిడిపి నాయకులు నజీర్, హజరత్ బాబు, కొండారెడ్డి, తదితరులున్నారు.

గ్రామాల్లో సందర్శన

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని పలు గ్రామాల్లో మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల బోధన బృందం సందర్శన చేశారు. ఈ ఆదివారం స్థానిక ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ గోపికృష్ణ చైర్మన్‌గా వ్యవహరిస్తూ డాక్టర్ రమేష్, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ క్రాంతి కుమారి, డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో గండిపాలెం వెంగళరావు నగర్ గుడినేర అప్పసముద్రం గ్రామాలలో శని, ఆదివారాలు రెండు రోజులపాటు పర్యటించి గ్రామాలలో ఉన్న రైతులతో ముఖాముఖిగా వ్యవసాయ కళాశాల విశ్వవిద్యాలయం గ్రామ దత్తత కార్యక్రమం గూర్చి కూలంకుషంగా రైతులందరికీ తెలిపారు. గోపికృష్ణ గ్రామాలలోని రైతులందరికీ సవివరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గురించి డాక్టర్ నారాయణస్వామి ఉద్యాన పంటలలో ముఖ్యంగా బత్తాయి కూరగాయ పంటలు సాగులో మెళకువలు తెలిపారు. అలాగే డాక్టర్ రమేష్ వ్యవసాయ కళాశాల దత్తత చేపట్టబోయే కార్యక్రమాలు తెలపగా డాక్టర్ క్రాంతికుమారి డాక్టర్ అశోక్ కుమార్ గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న పంటలలోని తెగుళ్ల పురుగుల సమస్యల గురించి వివరణ సేకరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులున్నారు.

వ్యాయామం తప్పనిసరి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రతిఒక్కరూ వ్యాయామం చేయాలని, మిత ఆహారం తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని మెడికవర్ హార్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో షిరిడి సాయిరాం కళాశాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో డాక్టర్ బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యాయామం చేయాలని మిత ఆహారం తీసుకోవాలని, పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం పొగ తాగితే వారితోపాటు వారి పక్కన ఉండే వారికి కూడా గుండె వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. కళాశాల కరస్పాండెంట్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా తమ జీవితాన్ని గడపాలని, జీవితంలో ఒడిదుడుకులు సహజమని ఒత్తిడికి లోనైతేనే మనం అనేక వ్యాధులకు గురై చివరికి మరణించే పరిస్థితిలో కూడా ఎదురు కావచ్చని అందువల్ల అందరూ ప్రశాంతంగా ఆరోగ్యంగా జీవితాన్ని గడపాలని తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక మండల ఉపాధ్యక్షులు కామయ్య మాట్లాడుతూ సుగర్ వ్యాధిగ్రస్తులు తమతో పాటు చాక్లెట్లు, బిస్కెట్లు ఉంచుకోవాలని సుగర్ పెరిగిన వెంటనే ప్రమాదం లేదని, కానీ సుగర్ డౌన్ అయితే ప్రాణానికి ప్రమాదంలో పడుతుందని, అనంతరం డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ సృజన ముత్తుకూరు డాక్టర్ ఫిరోజ్ అహ్మద్, లోటస్ హాస్పిటల్ జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు కామయ్య, షిరిడి సాయిరాం కళాశాల కరస్పాండెంట్ రాజు, జన విజ్ఞాన వేదిక సభ్యులు కృష్ణప్రసాద్, సుంకు మురళి, గాడి సుధాకర్, అనంతసాగర్, మల్లికార్జున అధ్యక్షులు శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ క్యాంపులో పేషంట్లకు బిపి, సుగర్, బ్లడ్ సుగర్, టెస్ట్, ఈసీజీ , ఎకో టెస్టులు వారివారి వ్యాధి స్థాయిలను బట్టి పేషెంట్లకు ట్రీట్మెంట్ చేసి మందుల అందజేశారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఆత్మకూరులో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సుగర్ బిపి పేదలకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నాము.

ఈ క్యాంపులో రూ.200లకే రెండు నెలలకు సరిపడా మందులు ఇవ్వడం జరిగింది. రూ.80లకే ఇన్సూలిన్ ఇస్తామన్నారు. ప్రజలందరూ ఎక్కువమంది హాజరై ట్రీట్మెంట్ తీసుకోవడం విధిగా జరుగుతూ ఉందని, జన విజ్ఞాన వేదిక మండల శాఖ తెలియజేశారు. ఈ క్యాంపులో గుండె సంబంధిత వ్యాధి నిపుణుల ద్వారా వైద్యం జరగడం సంతోషకరంగా ఉందని తమ హర్షాన్ని వ్యక్తపరిచినట్లు జనవిజ్ఞాన వేదిక నాయకులు అన్నారు. ఈ క్యాంపులో అపోలో క్లినికల్ ల్యాబ్ ఆత్మకూరు వారు రూ.50లకు సుగర్ పరీక్షలు చేస్తున్నందుకు భక్తులు ప్రత్యేకంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, రెడ్‌క్రాస్ జనరల్ సెక్రటరీ సాదిక్ హుస్సేన్, జెవివి సీనియర్ నాయకులు లక్కు కృష్ణప్రసాద్, హరికృష్ణ, ఒంటేరు మల్లికార్జున, యుటిఎఫ్ నాయకులు గంగాధర్ పెంచలయ్య, శివప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, ఖాజారసూల్, పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెవివి నాయకులు

సమావేశం విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి

13న జరిగే సిపిఎం ప్రాంతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ 13న ఉదయగిరి సీతారాంపురం, వరికుంటపాడు మండలాల సిపిఎం ప్రాంతీయ సమావేశం జరుగుతుందని, అందులో మండల సిపిఎం కార్యదర్శి ఎన్నుకోనున్నట్లు తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సిపిఎంగా ఉదయగిరి ప్రాంత అభివృద్ధిపై కొన్ని డిమాండ్లను తీసుకొచ్చామని నేటికీ అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయన్నారు. ముఖ్యంగా వలసలు నివారణకై ఫ్యాక్టరీలు నిర్మాణం అసంపూర్తిగా ఉన్న పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ సీతారాంసాగర్ నిర్మాణాలను చేపట్టాలని డిమాండ్ చేశామన్నారు. వాటిపై జరిగే సమావేశంలో తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించాలన్నారు. అలాగే ఉదయగిరి నుండి నందవరం, ఉదయగిరి బండగానిపల్లి ఘాట్ రోడ్డు అధ్వానంగా దర్శనం ఇస్తున్న రోడ్డును నిర్మించి వాహనదారుల ప్రజల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలు తీర్చలేని ఏ ప్రభుత్వానికైనా గడ్డుకాలం ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాషా, సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు, రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య, సీతారాంపురం నాయకులు కోడె రమణయ్య, పందిళ్ళ వెంకటేశ్వర్లు, నాయబ్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కటారి అజయ్‌కుమార్

ఆదర్శప్రాయుడు ఎస్ ఆర్ శంకరన్

ప్రజాశక్తి-జలదంకి

భారతదేశంలో ఐఎఎస్‌లకు ఆదర్శప్రాయుడిగా పరిపాలనా దక్షకుడిగా పీడిత ప్రజల పక్షపాతిగా పనిచేసిన ఐఎఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ పలువురికి ఆదర్శప్రాయుడని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. నిరుపేదలైన గిరిజనులు షెడ్యూల్ కులాలు కష్టజీవులు పీడిత ప్రజల పక్షాన సంక్షేమ పథకాలను అందించిన గొప్ప పరిపాలనాదక్షుడు ప్రజాస్వామిక వాది త్యాగశీలుడు, నిడారంబరుడు, నిజాయితీ పరులు ఎస్ ఆర్ శంకరన్‌ను ఐఎఎస్ అధికారులు అందరూ ఆదర్శంగా తీసుకొని దేశాన్ని ప్రగతి బాటలో తీసుకుపోవడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ఆయన మద్రాసులో జన్మించి ఆంధ్రప్రదేశ్‌లో సాంఘిక సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసి త్రిపుర రాష్ట్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసే ప్రజల మన్ననలను పొందిన గొప్ప అధికారి అని, ఆయన అవినీతికి తావు లేకుండా స్వచ్ఛమైన పరిపాలన అందించిన మహానుభావుడు దివంగత ఎస్ఆర్ శంకర్ అని తెలియజేశారు. అక్టోబర్ 7న ఆయన వర్ధంతి సందర్భంగా అధికారులు వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

సిపిఎం నేతపై దాడి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నం గ్రామానికి చెందిన సిపిఎం, రైతు సంఘం నాయకులు వెన్ను వేణు ఆయన సతీమణి వెన్ను సుప్రజలపై ఆయన అన్న వెన్ను ఉమామహేశ్వర్ తీవ్రంగా గాయపరిచిన సంఘటన చోటుచేటుకుంది. బాధితుడు వివరాలు మేరకు.. గంగపట్నం గ్రామంలో స్థలం విషయంలో తనను, తన సతీమణి సుప్రజనును విచక్షణ రహితంగా తన అన్న కుటుంబం కొట్టిందని బాధితుడు వాపోయాడు. గాయాల పాలైన వేణు అతని భార్యను స్థానిక ఇందుకూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెన్ను వేణుపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-వింజమూరు

మండల కేంద్రమైన వింజమూరులోని శివాలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గాయత్రీ దేవి అలంకారంలో ఉన్న అన్నపూర్ణాదేవిని భక్తులు దర్శించుకున్నారు. ఉదయం నుండి అమ్మవారి గుడి ప్రత్యేక పూజా కార్యక్రమాలు తీర్థ ప్రసాద వినియోగించారు. అనంతరం మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో బాణసంచాలు కాల్చుకుంటూ ఉదయాన్నే ఆలయానికి తీసుకువచ్చారు. ఉభయ దాతలుగా కొండగరుడయ్య రామచంద్రయ్య వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యేక జిల్లాతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-ఉదయగిరి

వెనుకబాటు నివారణకు, మెట్ట ప్రాంతం అభివృద్ధికి ఉదయగిరి ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తేనే సాధ్యమని ఉదయగిరి జిల్లా ముఖ్యనేత డాక్టర్ కె.వేణుగోపాల్ ఉద్ఘాటించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో ఉదయగిరి జిల్లా సాధన సన్నాహక సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి జిల్లా ఏర్పాటుకు అవసరమైతే నిబంధనలను సడలించాలని చిన్న జిల్లాగా నైనా ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు జిల్లా సాధనకు పట్టుబట్టాలని పిలుపునిచ్చారు. అనాదిగా వివక్షకు గురవుతూ వెనుకబడిన ఉదయగిరి ప్రాంతాన్ని జిల్లాగా తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో నారాయణంపేట, ములుగు జిల్లాల ఏర్పాటు క్రమాన్ని వివరించారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో జిల్లా వాయిస్ వినిపించాలని కోరారు. అనంతరం ఉదయగిరి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్.దస్తగిరి అహమ్మద్ మాట్లాడుతూ పాలకులు ఈ ప్రాంతానికి తీవ్ర నష్టం కలిగించారని, కార్యాలయాలన్నీ తరలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు కొల్లా సాధన ఉద్యమానికి ప్రాతినిధ్యం వహించాలని కోరారు. అలాగే త్వరలో జరిగే నియోజకవర్గ స్థాయి సదస్సును విజయవంతం చేసి మన వాయిస్ బలం పెంచుకోవాలని జిల్లా ఉద్యమనేతలు షేక్.ఖాదర్‌బాషా, గాజులపల్లి రామరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్‌పి కోఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్, ఎమ్‌డి.ఖాజా, టీడీపీ ఓబుల్ రెడ్డి, వైఎస్ఆర్ మండల అధ్యక్షులు గానుగపెంట ఓబుల్ రెడ్డి, బిజెపి నేత అంద్రా పరంధామిరెడ్డి, ఉదయగిరి అభివృద్ధి ఫోరం అధ్యక్షులు పి.రామచంద్రమూర్తి, జె.వి.వి. నేత కె.శ్రీనివాసులు రెడ్డి, గానుగపెంట శ్రీనివాసులు రెడ్డి, ఎస్.ఎం. బాషా, ఉదయగిరి పుర ప్రముఖులు షేక్ అహమద్ బాషా, ఎస్.చెన్నకేశవులు, జె.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ వేణుగోపాల్

ఉత్తమ ఉపాధ్యాయుడికి పురస్కారం

ప్రజాశక్తి-వింజమూరు : మండలంలోని ఎంపిపిఎస్ మెయిన్ స్కూల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎర్ర పరమేశ్వర రావు నెల్లూరు ఐపిఎల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎస్-ఎస్ఎ ఎపిసి ఉషారాణి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందజేశారు. పరమేశ్వర రావు సుదీర్ఘంగా ఎంతోమంది విద్యార్థులను అభివృద్ధికి కృషి చేశారు. పరిసర ప్రాంతాల్లోనే పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయుల్లో చాలా మంచిపేరును సంపాదించారు. అనంతరం వీరిని ఉపాధ్యాయులు అధికారులు అభినందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చెంచలబాబు, వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు, బాల చెన్నయ్య, నరసింహులు, ప్రసాద్, మాల్యాద్రి, జగన్, తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.



రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి-కావలి : నాలుగు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన తమ మిత్రుడు పుల్లానాగరాజు జయంతి సందర్భంగా అతని మిత్ర బృందం 27మంది పట్టణంలోని రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో ఆదివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పుల్లా నాగరాజు తండ్రి పుల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సేవా సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనే తమ కుమారుడు నాగరాజు నాలుగు సంవత్సరాల క్రితం తన పుట్టి నరోజుకు కొద్దిరోజుల ముందు ఒక రోడ్డు ప్రమాదంలో మరణించాడని, అతని జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు, అతని మిత్రులు ప్రతీ పుట్టినరోజు నాడు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, ఇది వరుసగా 5వ రక్తదాన శిబిరమని తెలిపారు. ఇకపై కూడా ఈ కార్యక్రమం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మిత్రబృందం పి.బాలాజీ, జి.సాయి, బి.శశి, పి.భావన, వై.వెంకటేశ్వర్లు, వి.నాగేంద్ర, పి.తిరుమల రావు, పి.సురేంద్ర, తదితరులు

పాల్గొని రక్తదానం చేశారు.